# ప్రిన్సెస్ బ్లౌజ్

**మీ సొంత జాకెట్ ని కుట్టుకోవటానికి వీలు కల్పించే ఈ స్టెప్ బై స్టెప్ వీడియో మీకోసమే.**














## కావాల్సిన మెటీరియల్

జాకెట్ కోసం ఒక మీటర్ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్
లైనింగ్ కోసం ఒక మీటర్ మ్యాచింగ్ ఫ్యాబ్రిక్
ప్రిన్సెస్ బ్లౌజ్ కోసం మా వెబ్ సైట్ www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకున్న టెంప్లేట్
చాక్ పీస్
కత్తెర
మ్యాచింగ్ దారం
రెండు మీటర్ల మ్యాచింగ్ పైపింగ్
బీడెడ్ పిన్నులు
స్కేల్
ఉషా జనోమ్ పైపింగ్ ఫూట్
8 అంగుళాల కన్సీల్డ్ జిప్పర్
8 అంగుళాల కన్సీల్డ్ జిప్పర్
హూక్ ఇంకా ఐసెట్
ఇంకా చేతి సూది

ఈ వీడియోలో, మీరు టెంప్లేట్ ని మార్క్ చేయటం, ఫ్యాబ్రిక్ కట్ చేయటం, బ్యాక్ ఇంకా ఫ్రంట్ పీసులని సిద్ధం చేయటం, షోల్డర్స్ ని కుట్టి వాటిని జాయిన్ చేయటం, పైపింగ్ ఎటాచ్ చేయటం ఇంకా నెక్ లైన్ కి బియాస్ స్ట్రిప్ ని కుట్టటం, మెయిన్ ఇంకా లైనింగ్ ఫ్యాబ్రిక్ ని జాయిన్ చేయటం, స్లీవ్స్ ని సిద్ధం చేసి వాటిని తగిలించటం, సైడ్ సీమ్స్ ఫినిషింగ్ ఇంకా జిప్పర్ ని ఎటాచ్ చేయటం ఇంక చివరిగా బాటమ్ కి హెమింగ్ చేసి, నెక్ లైన్ ని పూర్తి చేయటం నేర్చుకుంటారు.

## స్టెప్ 1 : టెంప్లేట్ మార్కింగ్ ఇంకా ఫ్యాబ్రిక్ కటింగ్

మీ చీరకు మ్యాచ్ అయ్యేలా మీకు నచ్చిన ఒక స్టైలిష్ ఫ్యాబ్రిక్ ని తీసుకుని దాన్ని పూర్తిగా ఓపెన్ చేయండి. ఇది మీకు కుడివైపు ఉండాలి. ఇప్పుడు ఫ్యాబ్రిక్ ని రైట్ సైడ్ రైట్ సైడ్ వైపు ఉండేలా సగానికి మడవాలి.

ఇప్పుడు, www.ushasew.com నుంచి డౌన్లోడ్ చేసుకున్న ప్రిన్సెస్ బ్లౌజ్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టాలి. ఫ్రంట్ గా మార్క్ చేసుకున్న రెండు టెంప్లేట్స్ తో ఇప్పుడు మొదలుపెడదాం. ఆ తర్వాత బ్యాక్ ఇంకా స్లీవ్స్ ని పెట్టాలి. మొదటి ఫ్రంట్ టెంప్లేట్ సూచించిన విధంగా మడత మీద ఉండేలా చూసుకోవాలి. ఇదే విధంగా బ్యాక్ టెంప్లేట్ కి కూడా చేయాలి.
ఇప్పుడు, ఈ టెంప్లేట్స్ అన్నీ కదలకుండా వీటికి కొన్ని బీడెడ్ పిన్నులు పెట్టుకోవాలి. అయితే పిన్నులు పెట్టేటప్పుడు అవి గుడ్డ రెండు పొరల్లోకి వెళ్ళేలాగా గట్టిగా గుచ్చుకోవాలి. అన్ని ముక్కలకి పిన్నులు పెట్టిన తర్వాత, గుడ్డ మీద ఈ టెంప్లేట్స్ ని ట్రేస్ చేసుకోవాలి. చాక్ పీస్ తో ఆ పని చేయండి. అన్ని టెంప్లేట్స్ ని సరిగ్గా ట్రేస్ చేసుకోవాలి, వంపులు, అంచుల దగ్గర జాగ్రత్తగా చేసుకోవాలి.




















డార్ట్స్ కోసం అన్ని నొక్కులు, మార్కులను మార్క్ చేసుకోవటం మర్చిపోకండి. మార్క్ చేసుకున్న తర్వాత, ఒక్కొక్కటిగా టెంప్లేట్స్ ని తీసేయండి. పిన్నులను తీసేటప్పుడు అవి ఎక్కడా గుచ్చుకోకుండా వాటిని మళ్ళీ పిన్ కుషన్ లో పెట్టండి. పిన్నులన్నీ తీసేసిన తర్వాత, టెంప్లేట్స్ ని ఒక పక్కన పెట్టుకోండి.
మనం మన టెంప్లేట్ ని కట్ చేస్తున్నప్పుడు ఫ్యాబ్రిక్ కి మళ్ళీ పిన్నులు పెట్టుకుందాం, అది కదలకుండా ఉంటుంది. ఫ్యాబ్రిక్ కదలకుండా ఉండటానికి ఒక ముక్కకి ఒకటి రెండు పిన్నులు పెట్టుకోవాలి. ఆ తర్వాత కత్తెర తీసుకుని కట్ చేయటం మొదలుపెట్టండి. ఫ్రంట్ పీస్ తో మొదలుపెట్టండి, స్టడీగా బ్యాగ్ పీస్ ని ఆ తర్వాత స్లీవ్ ని కట్ చేసుకోవాలి.

ముక్కలని కట్ చేయటం పూర్తైన తర్వాత, లైనింగ్ క్లోత్ ని తీసుకుని ఇదే విధంగా మళ్ళీ చేయండి. ఒక్కో టెంప్లేట్ కి మీ దగ్గర రెండు ముక్కలు ఉండాలి, ఒక మెయిన్ బ్లౌజ్ ఫ్యాబ్రిక్ అయితే ఇంకొకటి లైనింగ్ ఫ్యాబ్రిక్.

## స్టెప్ 2 – వెనుక డార్ట్స్ ని పెట్టటం.

ముందుగా బ్యాక్ టెంప్లేట్ మీద పని చేద్దాం. ఇందుకోసం బ్యాక్ మెయిన్ ఫ్యాబ్రిక్ ని అలాగే లైనింగ్ ఫ్యాబ్రిక్ ని తీసుకోండి. మీరు ఇక్కడ రెండు నొక్కులు, ఒక డాట్ ని చూడొచ్చు, అవి మనం డార్ట్స్ కోసం మనం మార్క్ చేసుకున్నవి. ఒక త్రిభుజంలా చేయటానికి స్కేల్ తో ఈ పాయింట్స్ ని జాయిన్ చేయాలి. అలాగే బ్యాక్ పీస్ ఎడమవైపు మీద మనం దీన్ని చేసుకోవాలి. ఇది చేయడానికి, ఒక పిన్ను తీసుకుని, ఫ్యాబ్రిక్ రెండు పొరల గుండా పిన్ను గుచ్చి వెనుక డార్ట్ పాయింట్ మధ్యలో మార్క్ చేసుకోవాలి. ఆ తర్వాత అంచు దగ్గర ఫ్యాబ్రిక్ ని సరిచేసుకుని పాయింట్స్ ఉన్నచోటు బాటమ్ దగ్గర నొక్కులు పెట్టుకోవాలి. సెంటర్ పాయింట్స్ ని జాయిన్ చేయాలి, అలాగే ఈ స్కేల్ తో ఈ నొక్కులను జాయిన్ చేయాలి. ఇప్పుడు కుడివైపు డార్ట్ ఉంది అలాగే బ్యాక్ పీస్ ఎడమ భాగానికి కూడా డార్ట్ ఉంది. ఇలాగే లైనింగ్ మెటీరియల్ కి కూడా చేయాలి.

ఇప్పుడు ఫ్యాబ్రిక్ ని మన ఉషా వండర్ స్టిచ్ ప్లస్ కుట్టు మిషన్ దగ్గరకు తీసుకువెళ్దాం. ఇప్పుడు మనం మెయిన్ ఫ్యాబ్రిక్ ఒక వైడ్ డార్ట్స్ ని కుడదాం. ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేసి, ఇక్కడ చూపిస్తున్నట్టుగా నక్కులను మ్యాచ్ చేసుకోవాలి. మడిచిన గీతని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి సరిచేసుకోవాలి. కుట్టటానికి ముందు, ప్యాటర్న్ సెలక్టర్ డయల్ A లో ఉండాలి, అది పొడవు కుట్టు కోసం, అలాగే స్టిచ్ లెంగ్త్ 2.5 లో పెట్టుకోవాలి. స్థిరంగా, ఖచ్చితంగా లైన్ మీద కుట్టాలి. మొదట్లోనూ, చివర్లోనూ రివర్స్ కుట్లు వేయటం మర్చిపోకండి. అది అయ్యాక, మనం ఇప్పుడు ఇంకోవైపుకి కూడా డార్ట్ కోసం ఇలాగే చెయ్యాలి. నక్కులని మ్యాచ్ చేసుకుని, లైన్ మీద కుట్టాలి. రివర్స్ కుట్లని వేసుకోవటం మాత్రం ఎప్పుడూ మర్చిపోకూడదు.

ఇప్పుడు మెటీరియల్ ని తిప్పి చదునుగా ఉండటానికి కుట్ల మీద సున్నితంగా నొక్కుకోవాలి. ఇదే విధంగా లైనింగ్ ఫ్యాబ్రిక్ డార్ట్స్ ని కుట్టుకుని చేయాలి. అది కుట్టటం అయ్యాక, క్రీసెస్ కోసం కుట్ల మీద నెమ్మదిగా ప్రెస్ చేయండి. వెనుక ముక్కలని పక్కన పెట్టండి.





















## స్టెప్ 3: బ్లౌజ్ ముందు భాగం సిద్ధం చేయటం

ఇప్పుడు ఫ్రంట్ ముక్కలన్నీ తీసుకోండి. ఇది మన మెయిన్ ఫ్యాబ్రిక్, ఇది లైనింగ్ ఫ్యాబ్రిక్. మెయిన్ ఫ్యాబ్రిక్ మీద మీరు చూస్తున్నట్టుగా, మేము టెంప్లేట్ సాయంతో మార్కులు పెట్టాం, అలాగే ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా అక్కడ నక్కులు పెట్టాం. ఇదే విధంగా, మెయిన్ ఫ్యాబ్రిక్ రెండో భాగానికి కూడా నక్కులు పెట్టాం. పిండి కట్ చేయాలి.

ఇదే విధంగా లైనింగ్ ముక్కలు రెండిటికీ చేయాలి. ఇప్పుడు మెయిన్ ఫ్యాబ్రిక్ నుండి పిన్నులు తీసేసి, వాటిని ఓపెన్ చేయాలి. వాటిని ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా పెట్టుకోవాలి. ఇప్పుడు మీకు ఒక మధ్య భాగం, రెండు చిన్న భాగాలు ఉంటాయి, అవి పక్కలవి. ఫ్యాబ్రిక్ కి రెండువైపులా నక్కులను మ్యాచ్ చేసుకుని, వీడియోలో చూపిస్తున్నట్టుగా రెండో భాగాన్ని మొదటి భాగంపై పెట్టాలి, రైట్ సైడ్ రైట్ సైడ్ వైపు ఉండాలి. వీటికి పిన్నులు పెట్టుకుందాం. ఆర్మ్ హోల్ వరకు మనం మిగిలిన ఫ్యాబ్రిక్ మొత్తానికి ఇలా పిన్నులు పెట్టుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా అంచులకి పిన్నులు పెట్టుకోవాలి. ఇదే విధంగా ఇంకోవైపుకి కూడా చేయాలి. నొక్కులను మ్యాచ్ చేసుకుని ఫ్యాబ్రిక్ కదలకుండా పిన్నులు పెట్టుకోండి. ఆ తర్వాత మిగిలిన అంచులను సరిచేసుకుని వాటికీ పిన్నులు పెట్టుకోవాలి. పిన్నులు పెట్టిన భాగాలను నెమ్మదిగా ఓపెన్ చేస్తే, ఇది ఈ విధంగా ఫ్రంట్ ఇంకా బ్యాక్ లాగా కనిపించాలి. అదే విధంగా, వీటినీ అరెంజ్ చేసుకుని, లైనింగ్ ఫ్యాబ్రిక్ కి పిన్నులు పెట్టాలి. రెండిటికీ పిన్నులు పెట్టిన తర్వాత ఫ్యాబ్రిక్ ఈ విధంగా ఉండాలి. ఇప్పుడు ముక్కలను కుట్టటం మొదలుపెడదాం. ముందుగా, మనం మెయిన్ ఫ్యాబ్రిక్ ని కుడదాం.  ప్రెస్సర్ ఫూట్ కింద పిన్నులు పెట్టిన ఒక సైడ్ ని పెట్టి కుట్టటం మొదలుపెట్టండి. మీరు కుడుతున్నప్పుడే పిన్నులను తీసేసుకోండి. ఇక్కడ చూడండి, మేము రెండు పక్కలా కుట్టాం. మెయిన్ ఫ్యాబ్రిక్ ని పక్కన పెట్టి, ఇప్పుడు లైనింగ్ ఫ్యాబ్రిక్ పని చూద్దాం. మెయిన్ ఫ్యాబ్రిక్ లాగే, మనం ఇప్పుడు లైనింగ్ ఫ్యాబ్రిక్ ముక్కలని కలిపి జాయిన్ చేసుకుందాం. రెండు పక్కలా కుట్టుకోవాలి, కుట్టేటప్పుడే మర్చిపోకుండా పిన్నులు తీసేసుకోవాలి. అలాగే మొదట్లోను, చివర్లోనూ పొడవు కుట్లు వేసే ప్రతిసారి అవి గట్టిగా ఉండటానికి రివర్స్ కుట్లు వేయటం మాత్రం మర్చిపోకండి.

ఆ పని అయ్యాక, ఇప్పుడు, సీమ్ అలొవన్స్ మీద నక్కులు పెట్టుకోవాలి, అప్పుడు డ్రస్ వేసుకున్నప్పుడు సర్క్యులర్ ఫ్యాబ్రిస్ సరిగ్గా ఉంటుంది. నక్కులు పెట్టేటప్పుడు కుట్లు మీద కట్ చేసుకోకుండా చూసుకోవాలి. లైనింగ్ కి, మెయిన్ ఫ్యాబ్రిక్ కి రెండిటికీ నక్కులు పెట్టుకోవాలి.

మీరు చూస్తున్నట్టుగా, మనం ఫ్రంట్ ముక్కలను జాయిన్ చేసాం. అవి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పుడు మనం ఆ కుట్ల మీద ఇస్త్రీ చేసుకోవాలి, అప్పుడే మన సీమ్ బాగా సెట్ అవుతుంది, మరింత అందంగా, ప్రొఫెషనల్ గా కనిపిస్తుంది. మెయిన్ ఫ్యాబ్రిక్ ముందు, వెనుక రెండువైపులా ఇస్త్రీ చేసుకోవాలి. వెనుక వైపు ఇస్త్రీ చేస్తున్నప్పుడు మిగిలిన సీమ్ అలౌన్స్ ని ఓపెన్ చేసి దానికీ ఇస్త్రీ చేసుకోవాలి. ఇదే విధంగా లైనింగ్ ఫ్యాబ్రిక్ కి కూడా ఇస్త్రీ చేయాలి. ఇస్త్రీ చేసేటప్పుడు మీ చేయి జాగ్రత్త, సురక్షితమైన దూరంలో ఉంచుకోవాలి.































## స్టెప్ 4 షోల్డర్స్ ని కుట్టటం ద్వారా ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసులని జాయిన్ చేసుకోవటం.

ఇస్త్రీ చేయటం అయ్యాక, ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్రంట్ పీస్ లని పరిచి వాటి మీద బ్యాక్ పీసులని పర్చుకోవాలి, రైట్ సైడ్ రైట్ సైడ్ ఫేసింగ్ లో ఉండాలి. బ్యాక్ ఇంకా ఫ్రంట్ పీసులని కలిపి ఎటాచ్ చేయటానికి మెయిన్ ఫ్యాబ్రిక్ షోల్డర్స్ ని ఇప్పుడు మనం కుట్టుకోవాలి. కొన్ని బీడెడ్ పిన్నులను తీసుకొని షోల్డర్స్ కి పిన్ను పెట్టుకోవాలి. ఇదే విధంగా లైనింగ్ ఫ్యాబ్రిక్ కి పెట్టుకోవాలి. ఇప్పుడు ఆ ముక్కలని మీ ఉషా వండర్ స్టిచ్ ప్లస్ దగ్గరకు తీసుకువెళ్ళి, ముందు మెయిన్ ఫ్యాబ్రిక్ షోల్డర్స్ ని కుట్టటం మొదలుపెట్టాలి. ప్రెస్సర్ ఫూట్ అంచుతో షోల్డర్ ని అలైన్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టండి. మొదట్లోను, చివర్లోనూ రివర్స్ కుట్లు వేయటం మాత్రం మర్చిపోకండి. పిన్నులు తీసేసి ఇదేవిధంగా ఇంకో షోల్డర్ ని కుట్టుకోవాలి. పొడవు కుట్లు వేయటం పూర్తి అయిన తర్వాత, అంచుల నుంచి పోగులు ఊడి రాకుండా షోల్డర్ కి జిగ్ జాగ్ కుట్లు వేసుకుందాం. ప్యాటర్న్ సెలక్టర్ డయల్ ని C కి, స్టిచ్ లెంగ్త్ ని 1.5 కి సెట్ చేసుకుని, మళ్ళీ షోల్డర్స్ మీద కుట్టుకోవాలి. జిగ్ జాగ్ కుట్లు వేసేటప్పుడు మనం రివర్స్ కుట్లు వేయాల్సిన అవసరంలేదు. మీ ఫైనల్ స్టిచెస్ ఈవిధంగా ఉండాలి. ఇదే విధంగా లైనింగ్ ఫ్యాబ్రిక్ కి కూడా చేయాలి. మన ఫినిషిడ్ స్టిచెస్ ఈవిధంగా ఉండాలి.

## స్టెప్ 5 – నెక్ లైన్ కి పైపింగ్ తగిలించటం బియాస్ ఫేసింగ్ చేయటం

మీరు చూస్తున్నట్టుగా, మనం ఇంతకుముందే మెయిన్ ఫ్యాబ్రిక్, లైనింగ్ ఫ్యాబ్రిక్ రెండిటికీ షోల్డర్స్ కుట్టుకున్నాం. రెండు ముక్కలను ఓపెన్ చేసి, మెయిన్ ఫ్యాబ్రిక్ ని లైనింగ్ ఫ్యాబ్రిక్ మీద పెట్టుకోవాలి, రాంగ్ సైడ్ రాంగ్ సైడ్ ఫేస్ చేస్తుండాలి. రెండు వైపులా షోల్డర్స్ ని మ్యాచ్ చేసి, వాటికి పిన్నులు పెట్టుకోవాలి.నెక్ ఫినిష్ కోసం పైపింగ్ ని ఇంకా బియాస్ స్ట్రిప్ ని తీసుకోండి. బియాస్ స్ట్రిప్ ని ఎలా తయారు చేయాలో తెలుసుకోవటానికి, మా వెబ్ సైట్ www.ushasew.com ని సందర్శించి టెంట్ డ్రెస్ టుటోరియల్ వీడియోని చూడండి. బియాస్ స్ట్రిప్ ని సగానికి మడుచుకోండి. బియాస్ స్ట్రిప్ ని పైపింగ్ మీద ఓవర్ లాప్ చేసి వాటిని నెక్ లైన్ రైట్ సైడ్ మీద పెట్టుకోవాలి. ఇప్పుడు వాటిని కలిపి కుడదాం.

ఇప్పుడు ఫ్యాబ్రిక్స్ ని మెషిన్ దగ్గరకు తీసుకువెళ్లండి, రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి పైపింగ్ ఫూట్ పెట్టి అది కదలకుండా బిగించుకోండి. అలాగే బారు కుట్టుకోసం ప్యాటర్న్ సెలక్టర్ డయల్ ని A కి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోవాలి. మొదట్లో అదనంగా కొంచెం పైపింగ్ ముక్కని, బియాస్ స్ట్రిప్ ని వదులుకుని కుట్టటం మొదలుపెట్టండి. ఫ్యాబ్రిక్ కి పైపింగ్ అలాగే బియాస్ స్ట్రిప్ రెండిటినీ కలిపికుట్టుకునేలా చూసుకోవాలి. అన్ని పొరలకు కుట్లు పడేలా చూసుకుంటూ, కుడుతున్నప్పుడే సరిచేసుకుంటూ ఉండాలి. ఇలాగే మెడ అంతా కుట్టాలి. చివరికి రావడానికి కొంచెం ముందు, మొదట్లో అదనంగా ఉన్న పైపింగ్ ని, బియాస్ స్ట్రిప్ ని మడుచుకుని చివర్లో వాటి మీద ముగించాలి, అందువల్ల అవి ఓవర్ ల్యాప్ లో ఉంటుంది, దానిమీదే కుట్టాలి. ఓవర్ ల్యాప్ మీ కుట్టిన తర్వాత. ఆపి, మిగిలిన ఫేసింగ్ ని, పైపింగ్ ని కట్ చేసుకోవాలి.

## స్టెప్ 6 – మెయిన్ ఫ్యాబ్రిక్ ని, లైనింగ్ ని రెండిటిని కలిపి జాయిన్ చేయటం



నెక్ లైన్ తర్వాత, రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి పైపింగ్ ఫూట్ ని పెట్టి బిగించుకోవాలి. తర్వాత, మనం ఇప్పుడు లైనింగ్ ని, మెయిన్ ఫ్యాబ్రిక్ ని కలిపి కుట్టుకోవాలి. చివర్లను మ్యాచ్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టండి. నెమ్మదిగా, స్టడీగా అన్నివైపులా కుట్టాలి. వంపుల దగ్గర జాగ్రత్తగా కుట్టాలి, కుట్లు నీట్ గా రావాలంటే చేయిని కదపకుండా స్టడీగా ఉంచుకోవాలి.





## స్టెప్ 7 స్లీవ్స్ ని సిద్ధం చేయటం



ఇంక తర్వాత చేయాల్సిన పని స్లీవ్స్. ఫ్యాబ్రిక్ కి పెట్టిన పిన్నులు తీసేయాలి. స్లీవ్ అంచులకి చేతిపని చేసుకోవాలి. దీని కోసం అందమైన లేదా ఏదైనా ఒక మ్యాచింగ్ పైపింగ్ తీసుకోండి. ఇప్పుడు, స్లీవ్స్ ఓపెన్ చేసి లైనింగ్ ని వాటి మీద పరుచుకోవాలి, రైట్ సైడ్ రైట్ సైడే ఉండాలి. ఇప్పుడు, మెయిన్ ఫ్యాబ్రిక్ కి, లైనింగ్ ఫ్యాబ్రిక్ కి మధ్య బాటమ్ అలౌన్స్ వెంట పైపింగ్ ముక్కని పెట్టాలి, ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా మూడు ముక్కలు కదలకుండా ఉండటానికి మూడిటికీ కలిపి పిన్ను పెట్టుకోవాలి. లైంగ్త్ దగ్గర పైపింగ్ ని కట్ చేసుకుని, ఇది విధంగా ఇంకో స్లీవ్ కి కూడా చేసుకోవాలి. పైపింగ్ వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అదనంగా ఉన్న పైపింగ్ ని మళ్ళీ కట్ చేసుకోవాలి. ఇప్పుడు, మనం మార్క్ చేసిన చోట కుట్టుకోవాలి, కాబట్టి మనం ఇప్పుడు చేతిని తిప్పుకోవాలి, ఇది ఇలా ఉండాలి.





పిన్నులు పెట్టిన స్లీవ్స్ ని ఇప్పుడు కుట్టు మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళండి, పైపింగ్ కోసం, రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి పైపింగ్ పాదాన్ని పెట్టి దాన్ని గట్టిగా బిగించుకోవాలి. పాదంకింద పిన్నులు పెట్టిన చేతి అంచుని పెట్టి సరిచేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. కుడుతున్నప్పుడే దానికున్న పిన్నులు తీసేసుకోవాలి. పైపింగ్ పాదాన్ని ఎలా ఉపయోగించాలో వివరంగా తెలుసుకోవటానికి మా వెబ్ సైట్ www.ushasew.com ని సందర్శించి అందులోని వీడియోని చూడొచ్చు. ఇంక ఇదే విధంగా మరొక చేతిని కూడా కుట్టుకోవాలి. రాంగ్ సైడ్ మీద కుట్లు ఈ విధంగా ఉండాలి. అయితే మనం ఇంకా పూర్తి చెయ్యలేదు. ఫ్యాబ్రిక్ ని ఇప్పుడు రైట్ సైడ్ కి తిప్పుకోవాలి, పైపింగ్ బయటికి రావటానికి మనం పైపింగ్ అంచు మీద కుట్లు వేయాలి. కుట్టటం మొదలుపెట్టి చివరి వరకు కుట్టుకోవాలి, కుట్టేటప్పుడు నెమ్మదిగా, స్టడీగా కుట్టుకోవాలి. ఇదే విధంగా ఇంకో చేతిని కూడా కుట్టుకోవాలి.









అది కుట్టటం అయిపోగానే, ఇప్పుడు మనం అన్ని ఓపెన్ అంచులను కుట్టటం ద్వారా లైనింగ్ ఫ్యాబ్రిక్ ని మెయిన్ ఫ్యాబ్రిక్ కుట్టుకోవాలి. ఇప్పుడు పైపింగ్ పాదాన్ని తీసేసి ఏ A పాదాన్ని పెట్టుకుని, గట్టిగా బిగించుకోవాలి. ప్రెస్సర్ ఫూట్ తో చేతి అంచుని సరిచేసుకుని, కుట్టుకోవటం మొదలుపెట్టాలి. పివోట్ టెక్నిక్ ని ఉపయోగించి ఒక పూర్తి కుట్టులో ఇది చేసుకోవచ్చు. ఇదే విధంగా ఇంకో చేతిని కూడా కుట్టాలి. కుట్టిన తర్వాత మీ కుట్లు ఈ విధంగా ఉండాలి. మీరు ఇక్కడ చూస్తున్నట్టుగా, మనం పైపింగ్ కుట్టాం, ఫ్యాబ్రిక్స్ ని కలిపి కుట్టుకున్నాం.











## స్టెప్ 8 – చేతులని ఎటాచ్ చేయటం


ఇప్పటి వరకు చేసింది చూద్దాం, మనం నెక్ పైపింగ్ వేసాం, లైనింగ్ ఇంకా మెయిన్ ఫ్యాబ్రిక్ ని కలిపి కుట్టాం. తర్వాత, ఆర్మ్ హోల్ కి చేతిని ఎటాచ్ చేసుకోవాలి. మనం ఇంతకుముందే చేతికి మధ్యలో నక్కు పెట్టుకున్నాం, దాన్ని షోల్డర్ మధ్యకి మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి. స్లీవ్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టుకోవాలి, రైట్ సైడ్ రైట్ సైడే ఉండాలి,  వాటికి పిన్నులు పెట్టుకోవాలి. మధ్యలో పిన్నులు పెట్టిన తర్వాత, స్లీవ్ మొత్తం ఆర్మ్ హోల్ చుట్టూ పిన్నులు పెట్టుకోవాలి. పిన్నులు ఫ్యాబ్రిక్ అన్ని పొరలకి గుచ్చుకునేలా చూసుకోవాలి. ఇదే విధంగా ఇంకో స్లీవ్ కి కూడా చేసుకోవాలి. మధ్యలో పిన్నులు పెట్టి, ఆ తర్వాత మొత్తం స్లీవ్ కి పిన్నులు పెట్టుకోవాలి. పిన్నులు పెట్టిన ఫ్యాబ్రిక్ ని మీ మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళి స్లీవ్ ని ఆర్మ్ హోల్ కి కుట్టటం మొదలుపెట్టండి. కుడుతుండగానే దానికున్న పిన్నులను తీసేయండి. నెమ్మదిగా, స్థిరంగా ఇంకో చివరి వరకు ఇలాగే కుట్టుకోవాలి. కుట్టటం అయ్యాక, ఇంకో స్లీవ్ ని కూడా కుట్టుకోవాలి. కుట్టటం పూర్తయ్యాక స్లీవ్స్ కి జిగ్ జాగ్ చేసుకోవాలి. అందుకోసం సెట్టింగ్స్ ని జిగ్ జాగ్ కి మార్చుకుని అంచుల మీద మళ్ళీ కుట్టుకోవాలి. ఒక చేతికి జిగ్ జాగ్ చేసిన తర్వాత, ఇదే విధంగా ఇంకో చేతికి కూడా జిగ్ జాగ్ చేసుకోవాలి. మీ జిగ్ జాగ్ కుట్లు ఈ విధంగా ఉండాలి.















## స్టెప్ 9 – సైడ్ సీమ్స్ ని పూర్తి చేసి, జిప్పర్ ని ఎటాచ్ చేయటం.

మీరు ఇక్కడ చూస్తున్నట్టుగా,  మనం స్లీవ్స్ ని జోడించేసాం. ఇప్పుడు సైడ్ సీమ్స్ విషయం చూద్దాం, ముందుగా ఆర్మ్ హోల్స్ ని కలిపి మ్యాచ్ చేసి అవి కదలకుండా పిన్ పెట్టి ఆ తర్వాత వాటికి, స్లీవ్స్ కి పిన్నులు పెట్టుకోవాలి, అలాగే బ్లౌజ్ ఒకవైపు చేసుకోవాలి. జాకెట్ ఎడమ వైపు, మనం కన్సీల్డ్ జిప్ ని తగిలించాలి. ముందు ఆర్మ్ హోల్స్ ని జాయిన్ చేసుకుని స్లీవ్స్ భాగానికి పిన్నులు పెట్టుకోవాలి. జిప్ ని ఆర్మ్ హోల్ కింద ఎటాచ్ చేస్తాం. ఇది కన్సీల్డ్ జిప్ కాబట్టి ఈ వీడియోలో చూపిస్తున్నట్టు ఫ్యాబ్రిక్ కుడివైపు జిప్పర్ కుడివైపుని పెట్టుకోవాలి. ఈ వీడియోలో చూపిస్తున్నట్టు జిప్పర్ ఒక వైపుని జాకెట్ ముందువైపుకి పెట్టి పిన్ను పెట్టుకుని అలాగే జాకెట్ వెనుక ఇంకోవైపుకి పిన్నుపెట్టుకోవాలి. ఇప్పుడు బ్లౌజ్ రైట్ సైడ్ సీమ్ మీద కుట్టాలి. మెషిన్ ని బారు కుట్ల కోసం సెట్ చేసుకుని బ్లౌజ్ బాటమ్ నుంచి కుట్టటం మొదలుపెట్టి స్లీవ్స్ చివరి వరకు కుట్టాలి. మీ కుట్లు ఈ విధంగా ఉండాలి.

ఇప్పుడు ఎడమవైపు విషయానికొద్దాం. దానికి ముందు ఆర్మ్ హోల్ నుంచి 1.5 అంగుళాలు కొలిచి మార్క్ పెట్టుకోవాలి. ఈ మార్కింగ్ జిప్ పాయింట్ చివర్ని సూచిస్తుంది. స్లీవ్ నుంచి కుట్టటం మొదలుపెట్టి ఆర్మ్ హోల్ వరకు కుట్టుకుంటూ వెళ్లండి, 1.5 అంగుళం మార్క్ వరకు కుట్టి, ఆపండి. మీరు కుట్టినది ఈ విధంగా ఉండాలి.

తర్వాత, మనం ఆ జిప్ ని ఎటాచ్ చేసుకోవాలి. అందుకోసం, రెగ్యులర్ ఫూట్ ని తీసేసి ఉషా జనోమ్ జిప్పర్ ఫూట్ ని పెట్టి గట్టిగా బిగించుకోవాలి. జిప్ ని ఓపెన్ చేసి ఒకవైపు పిన్ను పెట్టిన జిప్పర్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి సరిచేసుకుని, కుట్టటం మొదలుపెట్టండి. కుట్టేటప్పుడు చేయి కదలకుండా ఉండాలి, జిప్ బారు లైన్ లో ఎటాచ్ చేసుకోవాలి.











అది కుట్టిన తర్వాత, ఇంకోవైపు కూడా కుట్టుకోవాలి, కుట్టుకునేటప్పుడే పిన్నులు తీసేసుకోవాలి. ఇక్కడ మనం ఇంకో కుట్టు కూడా వేసుకోవాలి. జిప్ పళ్ళు తెరిచి, జిప్పర్ పళ్ళకి వీలైనంత దగ్గరగా కుట్టుకోవాలి, జిప్ లాగడానికి ఏ ఇబ్బందిలేకుండా గట్టిగా కుట్లు వేసుకోవాలి. ఇలా కుట్లు వేయటం వల్ల జిప్పర్ ఎటాచ్ మెంట్ గట్టిగా ఉంటుంది. ఇదే విధంగా జిప్పర్ కి రెండువైపులా చేయాలి. ఏవైనా దారాలు మిగిలితే కట్ చేసుకోండి. మీరు ఇక్కడ చూస్తున్నట్టుగా, మనం బ్లౌజ్ కి జిప్పర్ ని ఎటాచ్ చేసాం. ఇప్పుడు మళ్ళీ జిప్పర్ ఫూట్ ని తీసేసి రెగ్యులర్ ఫూట్ ని పెట్టి గట్టిగా బిగించుకోవాలి. సైడ్ సీమ్స్ మీద జిగ్ జాగ్ చేసుకోవాలి. పాటర్న్ సెలక్టర్ డయల్ ని C కి, స్టిచ్ లెంగ్త్ ని 1.5 కి సెట్ చేసుకుని స్లీవ్స్ నుంచి కుట్టటం మొదలుపెట్టాలి. జిప్పర్ దగ్గరకు వచ్చినప్పుడు, రెండు సీమ్ అలౌవన్సెస్ ని ఓపెన్ చేసి జిప్పర్ రెండు వైపులకి వేర్వేరుగా కుట్లు వేసుకోవాలి. ఇది చూడ్డానికి రిపీట్ చేస్తున్నట్టుగా ఉండొచ్చు కానీ జిగ్ జాగ్ కుట్లు మీకుట్లకి అద్భుతమైన చక్కని ఫినిషింగ్ ని ఇస్తాయి, అలాగే అంచుల నుంచి పోగులు ఊడకుండా ఉంచుతాయి. ఇప్పుడు సైడ్స్ చాలా నీట్ గా ఉన్నాయికదా?

చివర్లో మీ జిప్పర్ ని చెక్ చేసుకుని కొంచెం ఎక్కువ జిప్ ని వదులుకుని మిగిలిన దాన్ని కట్ చేసేసుకోవాలి.









## స్టెప్ 10 – బ్లౌజ్ బాటమ్ హెమ్ పూర్తి చేయటం.

ఇంక ఇప్పుడు మనం బ్లౌజ్ బాటమ్ కి హెమింగ్ చేసుకోవాలి. అందుకోసం ఒక బియాస్ స్ట్రిప్ ని తీసుకుందాం, దీన్ని సగానికి మడిచి, దాన్ని బ్లౌజ్ కుడివైపున కుట్టాలి. బ్లౌజ్ ని మీ కుట్టు మిషన్ దగ్గరకు తీసుకురండి. జిప్పర్ ని ఓపెన్ చేసి ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా బ్లౌజ్ కుడివైపు మీద మడిచిన బియాస్ స్ట్రిప్ ని పెట్టాలి. ప్రెస్సర్ ఫూట్ అంచుతో దాన్ని సరిచేసుకుని కుట్టటం మొదలుపెట్టాండి. మొత్తం కుట్టాలి, కుడుతున్నప్పుడు బియాస్ స్ట్రిప్ ని మడుచుకుంటూ, సరిచేసుకోవాలి. చివరికి రాగానే, మిగిలిన దారాన్ని కట్ చేసుకోండి. ఇక్కడ చూస్తున్నారుగా, మనం బాటమ్ హెమ్ లైన్ ని కుట్టేసాం. ఇప్పుడు ఏవైనా దారాలు మిగిలితే కట్ చేసుకోవాలి. మీ ఫైనల్ కుట్లు ఈవిధంగా ఉండాలి. తర్వాత, మిగిలిన స్ట్రిప్ ని అరంగుళం ఎక్కువ ఉంచి మిగిలింది కట్ చేసుకోవాలి. ఇప్పుడు మనం బియాస్ ఫేసింగ్ అంచుని లోపలికి మడుచుకోవాలి, బాటమ్ ఫేసింగ్ మడతని కూడా ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా లోపలికి మడుచుకోవాలి. ఇప్పుడు మనం బ్లౌజ్ బాటమ్ మొత్తం చేతిపని చేసుకోవాలి. పట్టీ సరిగ్గా ఉండేలా చూసుకోవాలి, మీ కుట్లు నీట్ గా ఉండాలి.

అది అయిపోయిన తర్వాత, జిప్ బాటమ్ కి ఒక హూక్ ని జోడించి, అది కదలకుండా కుట్టు వేయాలి. జిప్ దానికదే తెరుచుకోకుండా ఉండటానికి ఓపెనింగ్ ని పటిష్ఠపర్చటానికి హూక్ ఎంతో ముఖ్యం. అలాగే అవతలవైపు దాని ఐ మీద కుట్లు వేయటం మర్చిపోకండి. దాదాపు పూర్తైంది.





## స్టెప్ 11 – నెక్ లైన్ ని పూర్తి చేయటం

బ్లౌజ్ ని ఇప్పుడు తిరగతిప్పుకుని, నెక్ లైన్ కి చివరి స్టెప్ అయిన చేతిపని చేసుకోవాలి. బియాస్ స్ట్రిప్ రాంగ్ సైట్ ని లోపలికి మడుచుకుని, చేతితో అది కదలకుండా కుట్టాలి. మొత్తం బియాస్ స్ట్రిప్ ని కుట్టాలి. మీ చేతిపని ఈ విధంగా ఉండాలి.

మన బ్లౌజ్ ఇప్పుడు సిద్ధమైంది!